సోమవారం

19-08-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 429 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD



మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com


## కోల్‌కతా కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు

### నెల 20న చీఫ్ జస్టిస్ సారధ్యంలో విచారణ

ముందడుగు జాతీయం:

పశ్చిమబెంగాల్ కోల్‌కతా ఆర్జీ కార్ దవాఖాన మెడికల్ కాలేజీ వైద్యురాలిపై లైంగికదాడి, హత్య కేసును సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ నెల 20న చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ సారధ్యంలోని బెంచ్ విచారించనున్నది. ఒకవైపు దేశవ్యాప్త నిరసనలు, మరోకవైపు హెల్త్ కేర్ సర్వీసుల నిలిపివేత నేపథ్యంలో సుప్రీంకోర్టు నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది. కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ పీజీ ట్రైనీ విద్యార్థిని డ్యూటీలో ఉండగా లైంగిక దాడి, హత్యకు గురయ్యారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. రాష్ట్రాల్లో వైద్యులు ఆందోళన బాట పట్టారు. పౌర సమాజం నిరసనకు దిగారు. ఈ ఘటనలో నిందితులకు తీవ్రమైన శిక్ష విధించాలని, తమకు భద్రత కల్పించాలని వైద్యులు డిమాండ్




చేశారు. ఇంతకుముందు సుప్రీంకోర్టులో న్యాయవాద వృత్తిలో ఉన్న ఇద్దరు న్యాయవాదులు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ కు లేఖ రాశారు. ఈ ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించాలని కోరారు. 'క్రూరత్వంతో మూగబోయిన బాధితులకు ఈ కేసులో న్యాయ వ్యవస్థ ద్వారానే న్యాయం జరుగుతుందని యావత్ దేశం చూస్తోంది. ఇతరులకు సేవ చేయడానికి జీవితాన్ని అంకితం చేసిన యువ వైద్యురాలి మరణానికి తగిన న్యాయం చేకూర్చాలి. భవిష్యత్ లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

## కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

### మంత్రి పొన్నం ప్రభాకర్



ముందడుగు హైదరాబాద్:

సర్వాయి పాపన్న జయంతి వేడుకల కార్యక్రమం అదివారం రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ వేడుకలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాలకు సర్వాయి పాపన్న స్ఫూర్తి గాథలు తెలియాలన్నారు. ఆయన స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పాపన్న గౌడ్ పర్యాటక కేంద్రానికి రూ.4.70 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.." కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. కులగణనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. 2 లక్షల మంది గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు అందిస్తాం. సర్వాయి పాపన్న జీవితం మనందరికీ ఆదర్శం. చరిత్రలో నిలిచిపోయేలా సర్వాయిపేట కోటను అభివృద్ధి చేస్తాం. కుల వృత్తుల శిక్షణకు స్కిల్ వర్సిటీలో స్థానం ఉంటుంది" అని పేర్కొన్నారు.




### ప్రపంచంలోనే మొదటి పోర్టబుల్ ఆసుపత్రి

మిగతా 2లో



### భారతీయ రైల్వేలో డైమండ్ క్రాసింగ్

మిగతా 3లో



### కాలేజీ విద్యార్థినికి బైక్ లిఫ్ట్ ఇచ్చి అత్యాచారం

మిగతా 3లో



### నుదుటిపై పెట్టె ముద్దు.. దానికో ప్రత్యేకమైన అర్థం

మిగతా 5లో



### ప్రతి రెండు గంటలకు నివేదిక ఇవ్వండి

మెయిల్, ఫ్యాక్స్ లేదా వాట్సాప్ ద్వారా పంపండి

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు

02

## 40% మందికి మాత్రమే రుణమాఫీ

### రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు కెటిఆర్ లేఖ

ముందడుగు తెలంగాణ:

తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు రుణమాఫీపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశారు. రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరపున లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. " సీఎం చెబుతున్న లెక్కలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు మధ్య తేడా ఉంది. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారు. కానీ, రాష్ట్రంలో 40శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేశారు. రూ.40 వేల కోట్ల రుణమాఫీ అని కేవలం.. రూ.17 వేల కోట్లే చేశారు. రుణమాఫీ చేయకుండా రైతులను నట్టేట ముంచారు. వారి తరపున భారాస పోరాడుతుంది" అని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.



ముందడుగు
సోమవారం,
19-08-2024,
హైదరాబాద్

## ప్రతి రెండు గంటలకు
# నివేదిక ఇవ్వండి




ముందడుగు:

కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కళాశాలలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితులపై ప్రతి రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. దేశంలోని అన్ని రాష్ట్రాలలోని పోలీసు ఉన్నతాధికారులు ప్రతి రెండు గంటలకు మెయిల్, ఫ్యాక్స్ లేదా వాట్సాప్ ద్వారా కేంద్రానికి నివేదికలు పంపాలని హోంశాఖ ఆదేశించింది. వాటి ఆధారంగా పరిస్థితులను అంచనా వేసి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. అత్యాచారం జరిగిన ఆసుపత్రిలో సంబంధిత అధికారుల నుంచి సరైన సమాచారం, మద్దతు లేకపోవడం, పోలీసులు నిందితుడికి సహకరిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ కేసును కోర్టు సీబీఐకు అప్పగించిందని పేర్కొంది. ఈ ఘటన నేపథ్యంలో ఇటీవల దేశంలో అన్ని వైద్యకళాశాలలకు నేషనల్ మెడికల్ కమిషన్ మార్గదర్శకాలు విడుదల చేసింది.

# ఇది ఒక్క వ్యక్తి చేసిన పని కాదు

- ఇతర నిందితులను రక్షించడానికి మమతా ప్రయత్నం
- జాతీయ మహిళా కమిషన్ మాజీ అధ్యక్షురాలు రేఖా శర్మ

ముందడుగు జాతీయం:

కోల్‌కతా జూనియర్ వైద్యురాలి అత్యాచార ఘటన పరిణామాలు చూస్తుంటే ఇది ఒక్క వ్యక్తి చేసిన పని కాదని అర్థమవుతోందని ఈ కేసులో ప్రమేయం ఉన్నవారిని రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) మాజీ అధ్యక్షురాలు రేఖా శర్మ ఆందోళన వ్యక్తం చేశారు.



"ఇది చాలా విషాదకర సంఘటన. ఒక మహిళ తన కార్యాలయంలో సురక్షితంగా లేకుంటే, ఇంకెక్కడ రక్షణ ఉంటుంది? ఈ ఘోరాన్ని చూస్తే ఒకరు చేసిన పనిలా అనిపించట్లేదు. కేసులోని ఇతర నిందితులను రక్షించడానికి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రయత్నిస్తున్నారు. పోలీసుల తీరుపైనా అనుమానాలు ఉన్నాయి. ప్రస్తుతం దీనిపై సీబీఐ దర్యాప్తు జరుగుతోంది. సీఎం దాచాలని చూస్తున్న విషయాలన్నీ అందులో బయటపడతాయి" అని పేర్కొన్నారు. ఇటీవల ఈ ఘనటకు సంబంధించిన విషయంలో రేఖాశర్మ మాట్లాడుతూ పనిప్రదేశాల్లో మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విఫలమయ్యిందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చెలరేగులున్న నేపథ్యంలో హత్యాచారం జరిగిన ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో బుధవారం అర్ధరాత్రి దుండగులు విధ్వంసం సృష్టించారు. ఆధారాలను నాశనం చేసేందుకు ఆ మూక ప్రయత్నించినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటువంటి దాడులు పునరావృతం అవ్వకుండా ఆసుపత్రి వద్ద ఆదివారం ఆంక్షలు విధించారు. మరో ఏడు రోజుల పాటు ఇవి అమల్లో ఉంటాయని పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.


## ప్రపంచంలోనే మొదటి
# పోర్టబుల్ ఆసుపత్రి

### ప్యారాచూట్ సాయంతో జారవిడిచిన రక్షణ శాఖ

ముందడుగు జాతీయం:


ప్రపంచంలోనే మొదటి 'పోర్టబుల్ హాస్పిటల్'ను భారత ఆర్మీ, వాయుసేన సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. విజయవంతంగా ఒక మారుమూల ప్రాంతానికి డెలివరీ చేశాయి. సొంతంగా తయారు చేసిన ఈ పోర్టబుల్ హాస్పిటల్‌ను 15 వేల అడుగుల ఎత్తు నుంచి ఐఏఎఫ్‌కు చెందిన రవాణా విమానం ద్వారా అనుకొన్న లక్షిత ప్రాంతంలో ప్యారాచూట్ సాయంతో జారవిడిచినట్టు రక్షణ శాఖ వర్గాలు శనివారం వెల్లడించాయి. మారుమూల ప్రాంతాల్లో ఆపత్కాల పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడే లక్ష్యంలో భాగంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ట్రామా కేర్ సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ఆరోగ్య మైత్రి హెల్త్ క్యూబ్‌లను తరలించారు. ప్రాజెక్ట్ 'బీహెచ్ఐఎస్‌హెచ్ఎం'లో భాగంగా ఈ





క్యూబ్‌లను దేశీయంగా అభివృద్ధి చేశారు. ఈ పోర్టబుల్ హాస్పిటల్‌ను తరలించేందుకు ఐఏఎఫ్ ఆధునాతన వ్యూహాత్మక సీ-130జే సూపర్ హెర్క్యూలస్ రవాణా విమానాన్ని వినియోగించింది. ఈ ఆపరేషన్‌లో ఆర్మీకి చెందిన పారా బ్రిగేడ్ కీలక పాత్ర పోషించిందని రక్షణ శాఖ తెలిపింది.

## చిన్నారి కిట్టయ్య.. సిత్రాల కిట్టయ్య..



ముందడుగు

వినోద్‌వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం 'అరి'. జయశంకర్ దర్శకుడు. శ్రీనివాస్ రామిరెడ్డి, డాక్టర్ తిమ్మప్పనాయుడు పురిమెట్ల పీహెచ్‌డీ, శేష మారంరెడ్డి నిర్మాతలు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమవుతున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఇటీవల విడుదల చేసిన ఈ సినిమాలోని 'ఓ.. చిన్నారి కిట్టయ్య.. సిత్రాల కిట్టయ్య..' పాట ఆడియన్స్‌ని బాగా ఆకట్టుకున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. తాజాగా ఇదే పాట మంగ్లీ వెర్షన్‌ని మేకర్స్ ఆదివారం ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా విడుదల చేశారు. ఈ పాటతో పాటు సినిమా కూడా బాగా ఆడాలని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అభిలషించారు. త్వరలో విడుదల కానున్న ఈ సినిమాకు కెమెరా: కృష్ణప్రసాద్, శివశంకర్ వరప్రసాద్, సంగీతం: అనూప్ రూబెన్స్.

ముందడుగు
సోమవారం, 19-08-2024, హైదరాబాద్

## తల్లి అంత్యక్రియలకు

# కూతురు బిక్షాటన

### ఇంటి ముందు దుప్పటిని పరిచిన బాలిక



ముందడుగు నిర్మల్:
నిర్మల్ జిల్లా తానూర్ మండలం బేల్ తరోడ గ్రామంలో గుండెలు పిండే విషాదం జరిగింది. తల్లి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లిని విగత జీవిగా చూసిన ఆ కూతురుకి ఏం చేయాలో అర్ధకాని పరిస్థితి నెలకొంది. స్థానికులకు ఈ వార్త తెలియడంతో మృత దేహాన్ని కిందికి దించారు. అయితే పూట గడవడమే కష్టంగా మారిని ఆ కుటుంబానికి అంత్యక్రియలకు కాసులు కరువయ్యాయి. ఆ కూతురు తల్లి మృతదేహం వద్ద ఎవరైనా సహాచం చేస్తారేమో అంటూ దీనంగా చూసింది. కానీ.. ఎవరూ తన తల్లి అంత్యక్రియలకు డబ్బులు ఇవ్వకపోవడంతో చివరకు తల్లికోసం కూతురు భిక్షాటన చేసింది. ఇంటి ముందు ఓ దుప్పటిని పరిచి అంత్యక్రియలకు సహాయం చేయాలను కోరుకుంటూ దీనస్థితిలో కూర్చున్న ఆ బాలికను చూసి.. అక్కడున్న వారందరికి కన్నీరు తెప్పించింది. చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయిన ఆ బాలికకు అన్నీ తానే అయి చూసుకుంటున్న తల్లి కూడా దూరమవడంతో బాలిక ఒంటరిగా మారింది. తల్లి అంత్యక్రియలకు భిక్షాటన చేస్తున్న ఆ బాలికను గ్రామ ప్రజలు కూడా పట్టించుకోక పోవడంతో దీన స్థితిలో ఉండిపోయింది. తన తల్లి అంత్యక్రియలకు సహాయం చేయాలని కోరుతుంది. దాతలు ఎవరైనా తన తల్లి అంత్యక్రియలకు డబ్బు ఇవ్వాలని చేతులెత్తి మొక్కుతూ కన్నీరు కార్చుతుంది.

# భారతీయ రైల్వేలో డైమండ్ క్రాసింగ్

- నాలుగు దిక్కుల నుంచి నాలుగు రైళ్లు
- ఇంజనీరింగ్ నైపుణ్యానికి, అద్భుతమైన ప్రతీక



ముందడుగు రైల్వే:
భారతీయ రైల్వేలో ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలు ఉంటాయి. దేశవ్యాప్తంగా 70వేల కిలోమీటర్లకు పైబడి ఉన్న రైలు మార్గాలపై రోజుకు కోటిమంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే ట్రాక్స్ ఒక ఎత్తయితే, నాలుగు దిక్కుల నుంచి రైళ్లు రావడం మరో ఎత్తు.

### నాలుగు దిక్కుల నుంచి రైళ్లు

దేశంలోని నాలుగు దిక్కుల నుంచి రైళ్లు రావడాన్ని డైమండ్ క్రాసింగ్ గా అభివర్ణిస్తారు. మహారాష్ట్రలోని నాగపూర్ లో ఈ జంక్షన్ ఉంది. భారతీయ రైల్వే ఇంజనీరింగ్ నైపుణ్యానికి, అద్భుతానికి ఇది ఒక ఉదాహరణ. నాలుగు దిక్కుల నుంచి నాలుగు రైళ్లు ఒకేసారి క్రాస్ చేస్తాయి. అయినా ఇంతవరకు అక్కడ ఒక్క ప్రమాదం కూడా జరగలేదు. అత్యంత సంక్లిష్టమైన ఇంజనీరింగ్ నిర్మాణంతోపాటు సమయ నిర్వహణ కచ్చితంగా ఉన్నప్పడే ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోవు. అన్ని దిక్కుల నుంచి వచ్చే రైళ్లను సురక్షితంగా పంపించడానికి అధికారులు, సిబ్బంది ఎంతో అప్రమత్తంగా పనిచేస్తుంటారు.

### ఢిల్లీ నుంచి చెన్నై వరకు

ఇండియాలో ఏకైక డైమండ్ క్రాసింగ్ అంటే నాగపూర్ అని అర్థం. తూర్పున ఉన్న కోల్ కతా నుంచి పశ్చిమాన ఉన్న ముంబయి వరకు, ఉత్తర దిక్కున ఉన్న ఢిల్లీ నుంచి దక్షిణ దిక్కున ఉన్న చెన్నై వరకు రైలు మార్గాలను ఈ డైమండ్ క్రాసింగ్ కలుపుతుంది. భారత ఉప ఖండానికి భౌగోళిక కేంద్రంగా ఉన్న నాగపూర్ నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు రైళ్లను అనుసంధానించడంలో ఈ క్రాసింగ్ ది కీలక పాత్ర. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేయడతోపాటు సరకు రవాణా కూడా ఇక్కడి నుంచి సులభంగా జరుగుతుంటుంది. భారతదేశ అభివృద్ధిలో నాగపూర్ డైమండ్ క్రాసింగ్ ది కీలకమైన పాత్ర అని చెప్పొచ్చు.

# దేశ ప్రజలంతా వెన్నంటి నిలవాలి

- తాము ప్రజలకు కృతజ్ఞతతో ఉంటాం
- కోల్‌కతా బాధితురాలి తండ్రి భావోద్వేగం




ముందడుగు పశ్చిమబెంగాల్:
కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో వైద్యురాలిపై జరిగిన దారుణ ఘటనపై బాధితురాలి తండ్రి భావోద్వేగానికి గురయ్యారు. ఇలాంటి హేయమైన ఘటన ఏ ఒక్కరికీ జరగరాదని కన్నీటి పర్యంతమయ్యారు. ఇక ఇలాంటి పరిస్థితి ఏ ఒక్క తల్లికీ ఎదురుకాకూడదని, తమలా ఏ ఒక్కరూ తమ పిల్లలను కోల్పోరాదని బాధితురాలి తల్లి అన్నారు. నిందితుడు పట్టుబడేవరకూ దేశ ప్రజలంతా తమ వెన్నంటి నిలవాలని ఇందుకు తాము ప్రజలకు కృతజ్ఞతతో ఉంటామని ఆమె కోరారు. ఇక కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో జరిగిన దుర్ఘటనతో దేశం ఉలిక్కిపడింది. వైద్యురాలి అత్యాచార ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి.

## కాలేజీ విద్యార్థినికి

# బైక్ లిఫ్ట్ ఇచ్చి అత్యాచారం

### బెంగళూరులో అమానుష ఘటన




ముందడుగు బెంగుళూరు:
కర్ణాటక రాజధాని బెంగళూరులో అమానుష ఘటన జరిగింది. 21 ఏళ్ల మహిళ కాలేజీలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నది. శనివారం రాత్రి కోరమంగళలో స్నేహితులతో కలిసి గెట్ టు గెదర్‌లో పాల్గొంది. ఆదివారం తెల్లవారుజామున 1 గంట సమయంలో హెబ్బగోడిలోని ఇంటికి బయలుదేరింది. బైక్‌పై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి లిఫ్ట్ కావాలా అని ఆ మహిళను అడిగాడు. తన అడ్రస్ చెప్పిన ఆమె అతడి బైక్ ఎక్కింది. అయితే హోసూర్ సర్వీస్ రోడ్ సమీపంలోని ఆమెను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. మరోవైపు ఆ మహిళ మొబైల్ నుంచి ఎమర్జెన్సీ మెసేజ్, లొకేషన్ అందుకున్న స్నేహితులు ఆమె ఉన్న చోటుకు చేరుకున్నారు. ఎరుపు రంగు జాకెట్ కప్పకుని ఉన్న ఆమెను చూశారు. అక్కడ ప్యాంటులో ఉన్న ఒక వ్యక్తిని పట్టుకునేందుకు వారు ప్రయత్నించగా అతడు పారిపోయాడు. అనంతరం స్నేహితులు ఆ మహిళను హాస్పిటల్‌కు తరలించడంతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ ప్రాంతాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అత్యాచారానికి పాల్పడిన బైకర్‌ను గుర్తించి అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు.

ముందడుగు
సోమవారం, 19-08-2024, హైదరాబాద్

## కాలచక్రం పుస్తకం ఆవిష్కరించిన
# ఆర్పీ పట్నాయక్

### డా. రవిశంకర్ రచించిన మూడవ పుస్తకం



ముందడుగు హైదరాబాద్:
ప్రముఖ వైద్యులు, ప్రొపెసర్ డాక్టర్. రవిశంకర్ రచించిన కాలచక్రం పుస్తకాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ అదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. రోగులకు సేవ చేసే పనిలో నిత్యం బిజీగా ఉండే డా. రవిశంకర్ ఒక రచయిత మాదిరిగా పుస్తకాలు రాయడం అభినందించదగ్గ విషయం అన్నారు.

రాష్ట్రం నలుమూలల నుంచి ఎంతోమంది రోగులు వారికి దగ్గరికి వస్తుంటారని, రోగుల జీవితాలను మరీ దగ్గరి నుంచి చూసే అవకాశం వారికే ఉంటుందన్నారు. ప్రజల జీవన విధానాలు, సమస్యలను అక్షరాల రూపంలో తీసుకువచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. పుస్తక రచయిత డాక్టర్. రవిశంకర్ మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉంటున్న, తనకు ఉన్న ఖాళీ సమయంలో యువతను, సమాజాన్ని మేల్కొలిపే రచనలు చేస్తున్నానని తెలిపారు. ఇది తాను రచించిన మూడవ పుస్తకమని, మరిన్ని పుస్తకాలు రాసేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పొందర్ రాజేంద్ర పల్నాటి, సభ్యులు కొమటి రమేశ్ బాబు, బత్తిని రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో హైడ్రా పనితీరు అధ్భుతం

### మద్దతు ప్రకటించిన యూత్ ఫర్ యాంటీ కరప్షన్




ముందడుగు హైదరాబాద్:
హైదరాబాద్ నగరంలో చిన్న చినుకు పడితే చాలు వరద ఏరులై పారుతోంది. వర్షపు నీరు ఎక్కడికి పోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నగర పరిధిలో చాలా ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, పార్కులు కబ్జాకు గురయ్యాయి. హైదరాబాద్ నగరంలో HYDRA పేరుతో చెరువులను, కుంటలను కబ్జా చేసిన వారిపై మీరు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, హైడ్రా అధినేత రంగనాథ్ పనితీరు అభినందనీయం.. మీలాంటి నిజాయితీ అధికారులు చేసే పనితీరును మా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నుంచి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. అక్రమార్కులపై, కబ్జాదారులపై మీ పనితీరు ఇలాగే కొనసాగాలని కోరుతున్నాను. మీరు చేసే పనికి మా యూత్ ఫర్ యాంటీకరప్షన్ సంస్థ పొందర్ రాజేంద్ర

# మహిళల రక్షణలో బాధ్యులవ్వాలి

### ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ శిఖాగోయెల్




ముందడుగు హైదరాబాద్:
సురక్షిత సమాజం కోసం రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతు తెలుపాలని, మహిళల రక్షణలో బాధ్యులు కావాలని వింగ్ డీజీ శిఖాగోయెల్ ఎక్స్ వేదికగా కోరారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న నేరాలపై స్వీయ అవగాహన అవసరమని తెలిపారు. మహిళలకు రక్షణ కల్పించే విషయాల గురించి తెలుసుకోవాలని సూచించారు. గృహహింస, లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తమ పరిసరాల పరిధిలో ఎవరైనా అలా చేస్తే.. డయల్ 100కు కాల్ చేయాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరిగే నేరాలు, లైంగిక వేధింపులు, ర్యాగింగ్, గుడ్, బ్యాడ్‌టచ్ వంటి అంశాలపై ఇంట్లోని మగ పిల్లలకు తెలియజేయాలని శిఖాగోయెల్ చెప్పారు.




## బడులకు
# వెయ్యికోట్ల బకాయి

- సివిల్ వర్క్స్ బిల్లులే 650 కోట్లు
- ఏదో ఒకటి తేల్చాలన్న విద్యాశాఖ

ముందడుగు హైదరాబాద్:
రాష్ట్రంలో సర్కారు బడుల రూపురేఖలు మార్చేందుకు కేసీఆర్ సర్కారు చేపట్టిన 'మన ఊరు – మన బడి' ప్రశ్నార్థకమైంది. ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారా? లేక ఆపేస్తారా? అన్నది ఇప్పటికీ తేలడం లేదు. దీనిపై ఏదో ఒకటి తేల్చాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. పథకం కొనసాగింపు, పెండింగ్ బిల్లులు క్లియరెన్స్‌పై స్పష్టతనివ్వాలని లేఖలో ప్రస్తావించినట్టు తెలిసింది. మొత్తం 12 అంశాలతో బడులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాన్ని మూడు విడతలుగా అమలుకు గత ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేసింది.

# ఏసీబీకి చిక్కిన ఆలయ ఈవో

### రూ.20 వేలతో పట్టుబడిన భిక్షమాచారి



ముందడుగు, కొత్తగూడ/మరిపెడ :
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ఆలయ ఈవో భిక్షమాచారి ఆదివారం లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఆలయ పరిధిలో పూజా సామగ్రి దుకాణం నిర్వహించే నల్లపు సాంబయ్య నుంచి డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో విసుగుచెందిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పథకం ప్రకారం రూ.20 వేలు ఈవోకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని భిక్షామాచారి ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.70 వేల నగదు, 270 గ్రాముల వెండి, 4 గ్రాముల బంగారం లభ్యమైనట్టు ఏసీబీ సీఐ ఎస్ రాజు తెలిపారు.

ముందడుగు
సోమవారం, 19-08-2024, హైదరాబాద్

# నుదుటిపై పెట్టె ముద్దు.. దానికో ప్రత్యేకమైన అర్థం

**భద్రత, రక్షణ అనే భావాన్ని కలిగిస్తుంది ▪ గౌరవాన్ని చూపించడానికి కూడా ఈ ముద్దే**

ముందడుగు ప్రత్యేకం:

ఇష్టమైన వారికి అప్యాయంగా ఇచ్చుకునేది ముద్దు. ఒక తండ్రి పిల్లలకు, భార్యాభర్తలు, ప్రేమికులు అప్యాయంగా పెట్టుకోవడం మామూలే. అయితే ముద్దులో చాలా రకాలు ఉన్నాయి, ఒక్కో దానికి ఒక్కో అర్థం ఉంటుంది. నుదుటిపై ముద్దుకు కూడా ప్రత్యేకమైన అర్థాలు ఉన్నాయి. కేవలం రొమాంటిక్ పార్ట్‌నర్స్ మాత్రమే కాకుండా తల్లిదండ్రులు-పిల్లలు, అన్నాతమ్ముళ్లు, అక్కాచెల్లెలు, అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెలు, ఫ్రెండ్స్ కూడా ఒకరినొకరు ఫోర్‌హెడ్ మీద కిస్ చేసుకోవచ్చు. మరి ఈ ముద్దుకు ఉన్న అర్థాలేంటి? ఒక రిలేషన్‌షిప్‌లో నుదుటిపై ముద్దు పెట్టుకోవడం ఎందుకు ముఖ్యమో ఒకసారి తెలుసుకుందాం.



## కేర్ చూపిస్తున్నామని అర్థం

నుదుటిపై ముద్దు పెట్టుకోవడం ద్వారా ప్రొటెక్ట్ చేస్తున్నామని, కేర్ చూపిస్తున్నామని తెలియజేయవచ్చు. ప్రియమైన వారి శ్రేయస్సు గురించి ఆలోచిస్తున్నామని, వారిని కంటికి రెప్పలా చూసుకుంటామని దీని అర్థం. ఈ కిస్ భద్రత, రక్షణ అనే భావాన్ని కలిగిస్తుంది. దీనివల్ల ముద్దు పెట్టుకున్న వ్యక్తి ప్రేమ, రక్షణ లభించినట్లు భావిస్తారు. ఒత్తిడి, ఆందోళన, బాధల సమయంలో ఫోర్‌హెడ్ కిస్ చాలా ఓదార్పునిస్తుంది. ప్రొటెక్ట్, కేర్ చేస్తున్నవారు తోడుగా ఉన్నారనే ఫీలింగ్ కలగజేస్తుంది. ఇది చాలా ఆనందాన్ని ఇస్తుంది. సెక్యూర్ ఫీలింగ్ కలిగిస్తుంది.

## గౌరవానికి ప్రతీక

గౌరవాన్ని చూపించడానికి కూడా ఈ ముద్దు పెట్టుకోవచ్చు. ఈ కిస్ ఇచ్చేవారు తీసుకునేవారికి చాలా వాల్యూ ఇస్తున్నారని కూడా అర్థం చేసుకోవచ్చు. పెద్దవారి ఫోర్‌హెడ్ కిస్ చేయడం ద్వారా, వారి జ్ఞానం, అనుభవం, మార్గదర్శకత్వం పట్ల గౌరవాన్ని తెలియజేయవచ్చు. పిల్లల నుదుటిపై ముద్దు పెట్టడం ద్వారా, వారిపై ప్రేమను, వారి పట్ల మీకున్న శ్రద్ధను చూపించవచ్చు. ప్రియమైన వ్యక్తి నుదుటి ముద్దు పెట్టడం ద్వారా, వారిపై ఉన్న ప్రేమను, అనుబంధాన్ని ఎక్స్‌ప్రెస్ చేయవచ్చు.

## ప్రేమ, అనురాగానికి గుర్తు

నుదుటిపై పెట్టుకునే ముద్దు అనేది ప్రేమ, అనురాగాన్ని వ్యక్తం చేయడానికి ఒక స్వచ్ఛమైన, నిజాయితీ మార్గం. నుదుటిని ముద్దు పెట్టేవారు గౌరవప్రదమైన, సున్నితమైన, శాశ్వతమైన ప్రేమను వ్యక్తం చేస్తున్నారని అర్థం చేసుకోవాలి. ఈ రకమైన ముద్దు రొమాంటిక్ కపుల్స్‌లో కామన్, కానీ ఇది తల్లిదండ్రులు, పిల్లలు, సోదర సోదరీమణులు, స్నేహితులు కూడా పెట్టుకోవచ్చు. ఫోర్‌హెడ్ కిస్ ద్వారా అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. స్వచ్ఛమైన, శాశ్వతమైన ప్రేమను తెలియజేయవచ్చు.

## శక్తివంతమైన ఫీలింగ్స్

నుదుటిపై ముద్దు అనేది ఒక సెన్సిటివ్ ఎమోషన్. ఇది ప్రేమ, శ్రద్ధను తెలియజేస్తుంది. ఈ కిస్‌ను నెమ్మదిగా, సున్నితంగా పెట్టుకుంటారు. శారీరక ఆకర్షణను మించి ప్రేమను కురిపిస్తారు. ఈ కిస్ సెక్సువల్‌గా ఉండదు. బలమైన, ప్రేమగల సంబంధాలను పెంపొందించడానికి సున్నితత్వం, సన్నిహితం చాలా ముఖ్యమైనవి. నుదుటి ముద్దు ఈ ఫీలింగ్స్‌ను చాలా శక్తివంతంగా ఎక్స్‌ప్రెస్ చేస్తుంది.

## ఒంటరితనానికి ఓదార్పు

కష్ట సమయాల్లో, నుదుటిపై ఇచ్చే ముద్దు చాలా ఓదార్పునిస్తుంది. వారితో ఉన్నామని, వారికి మద్దతు ఇస్తామని మాటలకు మించి తెలియజేస్తుంది. విచారం, నిరాశ, అనిశ్చితి వంటి భావోద్వేగాలతో బాధపడుతున్నప్పుడు ఈ ముద్దు చాలా అర్థవంతంగా ఉంటుంది. ఒంటరితనం, నిరాశ తగ్గించగలదు. కష్ట సమయాల్లో ఓదార్పు, భరోసా చాలా ముఖ్యం. మనల్ని ఒకరు పట్టించుకుంటున్నారని, మద్దతు ఇస్తారని తెలుసుకోవడం చాలా హాయిగా ఉంటుంది. ఈ ముద్దు ద్వారా సానుభూతి, అవగాహన చూపించవచ్చు. దీనివల్ల బంధం మరింత బలంగా మారుతుంది.